తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
31 ఆగస్టు 2024
పేజీలు : 08



## మత్తు వదిలిస్తున్న పోలీసులు

### ఈ ఏడాదిలో 360 కేసులు నమోదు

### రాజోలి ఎస్ఐ జగదీశ్వర్




**రాజోలి, ఆగస్టు 30 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనం నడిపారో..జైల్లో ఊచలు లెక్కబెట్టాల్సిందే. మద్యం మత్తులో వాహనాలు నడపటం వల్ల కలిగే ప్రమాదాల నివారణకు రాజోలి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాజోలి లోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ వద్ద, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల సరిహద్దు గల సుంకేసుల జలాశయంపై ఆయా ప్రాంతాల్లో ఏదో ఒక సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ మందుబాబుల కిక్కు వదిలిస్తున్నారు. రాజోలి పోలీస్టేషన్ పరిధిలో అత్యధికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా..మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు దాదాపుగా మధ్య వయస్సు కలిగినవారే ఉన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు మద్యం తాగి వాహనాలు నడిపిన 200 మంది, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న160 మందుబాబుల పై కేసులు నమోదు చేశారు.

మిగతా7లో

## భూ కబ్జాదారులపై చర్యలు తప్పవు

- మహబూబ్ నగర్‌లో నిబంధనల ప్రకారమే ఇళ్ల కూల్చివేతలు
- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
నిబంధనల ప్రకారమే మహబూబ్ నగర్ లోని 523 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాల కూల్చివేతలు జరిగాయని, ప్రభుత్వం భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తప్పవని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాల కూల్చివేతలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించిన తీరు సరైంది కాదన్నారు. గురువారం తెల్లవారు జామున ఇండ్లను కూల్చివేశారు అనడం ముమ్మాటికి నిజమే అని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇల్లు కట్టుకోవడం తప్పు కాబట్టి కూల్చి వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో 2 వేల దొంగ పట్టాలు ఇచ్చింది మీరు కాదా ? అని శ్రీనివాస్ గౌడ్ ని ప్రశ్నించారు. దొంగ పట్టాలు కాబట్టి ఆ ఇళ్లలో ఎవరూ లేరని ఉంటే కూల్చివేతల సమయంలో గాయాలు అయ్యేవని అన్నారు. ఆరోజు దళారులు చేసిన పనికి ఈరోజు అమాయకులు బల య్యారని, ఆ దళారులు ఎవరో మహబూబ్ నగర్ ప్రజలకు తెలుసన్నారు. ప్రభుత్వం ఇచ్చింది 60 లేదా 70 గజాలు గజాలు ఇస్తే120 గజల్లో ఇండ్ల కట్టడాలు 7లో..

## గురుకుల విద్యార్థులు పొల్యూషన్‌తో అవస్థలు



- భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలోనే ఉంది
- సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరిశీలన
- ఎస్సి, ఎస్టి చైర్మన్ బి. వెంకటయ్య

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 30 (జనం సాక్షి )**
గురుకుల పాఠశాల విద్యార్థుల పొల్యూషన్ వల్ల అవస్థలు పడుతున్నరన్న విషయం తన దృష్టికి వచ్చిందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తో మాట్లాడి చర్యలు తీసుకుంటామ ఎస్సి ,ఎస్టి చైర్మన్ బి. వెంకటయ్య నిపేర్కొన్నారు. శుక్రవారం పటాన్చెరువు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎస్సి ,ఎస్టి చైర్మన్ బి. వెంకటయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,స్టోర్ రూమ్, భోజనశాలను ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వంటగది స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనంపెంపొందించాలన్నారు.



మిగతా7లో

## గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



### మంటపాలకు అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పీ యోగేష్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. శుక్రవారం గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నారాయణపేట జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మండపాల నిర్వహకులకు జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఎస్పీ యోగేష్ గౌతమ్ పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.పోలీసుల అనుమతితో ఏక్కడైన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు, అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## ఖాతాదారుని 5.20 లక్షలు స్వహా చేసిన బ్యాంకు అధికారి

### ఖాతాదారులకు తక్షణమే డబ్బులు ఇవ్వాలి

### టిపిసిసి ఎన్నారై సెల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్ రెడ్డి

**అచ్చంపేట ఆగస్టు 30 (జనం సాక్షి):**
అచ్చంపేట పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకులో ఖాతాదారులైన మోకురాల దాస్ గౌడ్, సునందల ఈ ఇద్దరి భార్య భర్తల అకౌంట్లో దాచుకున్నపై రూ. 5.20 లక్షలు బ్యాంకులో పనిచేస్తున్న క్లర్క్ కిరణ్ ఖాతా దారులకు తెలవకుండానే నేరుగా అకౌంట్‌లో ఉన్న డబ్బులను మాయం చేసాడని గత ఏడాది 7లో..

## యన్‌బిడబ్ల్యూ ఏక్సిక్యూషన్‌కు ప్రత్యేక టీమ్స్

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 30(జనంసాక్షి)**
జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న యన్‌బిడబ్ల్యూ (నాన్ బేయిలబుల్ వారెంట్స్)లు ఏక్సిక్యూషన్ కొరకు సబ్ డివిజన్ల వారీగా టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో యన్.బి.డబ్ల్యూ ఏక్సిక్యూషన్, మహిళల భద్రత పై నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఈ టీమ్స్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న నాన్ బేయిలబుల్ వారెంట్స్ త్వరితగతిన ఏక్సిక్యూషన్ అయ్యేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. సబ్-డివిజన్ల వారీగా ఉన్న షీ-టీమ్స్ బృందాలు బస్ స్టాండ్, స్కూల్స్, కళాశాల ప్రాంతాలలో నిరంతరం గస్తీ కాస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టాలని అన్నారు. లోకల్ పోలీసుల సహాయంతో కొత్త హాట్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. భరోసా, షీ-టీమ్స్ బృందాలు స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆన్లైన్ మోసాల గురించి ఈ కార్యక్రమంలో యస్‌బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ. ఇన్స్పెక్టర్ బి. రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, యస్. బి. ఎస్ఐ. యాదవరెడ్డి మరియు వివిధ సబ్-డివిజన్లకు చెందిన యన్.బి.డబ్ల్యూ టీం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.





## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన సీపీఐ నేత భాస్కర్ రెడ్డి

**చేర్యాల ఆగస్టు 30 (జనంసాక్షి):**
తెలంగాణ స్పీకర్ గడ్డం శివప్రసాద్ కుమార్‌ను సీపీఐ నేత కత్తుల భాస్కర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. చేర్యాల ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.



## లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్న 'పేట'ఎమ్మెల్యే దంపతులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట మండల పరిధిలోని లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం. పర్ణికరెడ్డి డా.విశ్వజిత్ రెడ్డి దంపతులు లక్ష్మమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం మరియు నీటి దానం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివారెడ్డి, నాయకులు గందే. చంద్రకాంత్, కోట్ల.రవీందర్ రెడ్డి, జొన్నల శుభాష్, సింగారం శ్రీనివాస్ రెడ్డి, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలి

**అచ్చంపేట ఆగస్టు 30 (జనం సాక్షి)**
ఆర్య వైశ్య కుల దేవత శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మ గౌరవానికి ఆత్మ త్యాగానికి ప్రత్యేక అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ ఎండోమెంట్ అధికారికంగా ప్రకటించింది. కావున తెలంగాణలో కూడా శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కులదేవత అయినటువంటి శ్రీ కన్యకా పరమేశ్వరి ఆత్మహార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం జరిపించాలని అధికార దినోత్సవంగా ప్రకటించాలని ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి వెంటనే ఆంధ్రప్రదేశ్లో ప్రకటించిన విధంగానే తెలంగాణ వాళ్లు కూడా కన్యకా పరమేశ్వరి ఆత్మ అర్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా ప్రకటించాలని ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ సంబు వెంకటరమణ, జూలూరు సత్యనారాయణ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణ చేస్తే కేసులు తప్పవు

**కోహెడ ఆగస్టు 30:(జనంసాక్షి):**
ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు తప్పవని కోహెడ ఎస్సై అభిలాష్ అన్నారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు వింజపల్లి గ్రామం లోని మోయాతుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వారిని పట్టుకొని విచారించగా అతని పేరు గికురు శంకర్, గర్రెపల్లి శ్రావన్, గ్రామం వింజపల్లి వారి యొక్క బొలెరో వాహనంలో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా, దొంగతనంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. అలాగే బస్వాపూర్ గ్రామంలోని చామంతుల తిరుపతి తన ట్రాక్టర్‌లో మోయాతుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా, దొంగతనంగా తరలిస్తుండగా సదరు ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేయనైనది. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

# అంబులెన్స్‌లపై దాతల పేర్లు తొలగించడం అవివేకం

**బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్**

**వనపర్తి,ఆగస్టు30(జనంసాక్షి):**
పేద ప్రజల ఆరోగ్యరక్షణ లక్ష్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఏడు అంబులెన్సులను సమకూర్చారని బీఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ గుర్తు చేశారు. తన తల్లి పేరిట సొంత ఖర్చులతో కాకుండా పలువురు దాతలను ఒప్పించి గ్రామీణ ప్రాంతాల ప్రజలను వైద్య చికిత్సల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్ళ దానికి అంబులెన్సులను ఏర్పాటు చేశారని తెలిపారు.మిగతా వారికి స్ఫూర్తిని కలిగించే విధంగా వాటిపై వేసిన ఫోటోలు, పేర్లను ప్రస్తుత అధికార పార్టీ పెద్దల ఒత్తిడికి తలొగ్గి తొలగించడం అవివేకం అన్నారు. తొలగించిన దాతల ఫోటోలు, పేర్లను వెంటనే పెట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.వైద్య చికిత్సల



కోసం వ్యయ ప్రయాసలు పడుతున్న పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ ఆసుపత్రులను తలపించే విధంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని, మెడికల్ కళాశాలలకు కలిపి అన్ని సౌకర్యాలతో కూడిన 450 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయించిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సాంకేతిక ప్రమాణాలతో స్కానింగ్ సెంటర్స్,డయాలిసిస్ సెంటర్, సిబ్బందిని నిరంజన్ రెడ్డి మంత్రిగా సాధించారని పేర్కొన్నారు.ఆయన కృషివల్ల రోగులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా వైద్యం అందించడంతో ఎంతో మంది పేద ప్రజలు స్వాంతన పొందారని,ఆసుపత్రి సూపరింటెం డెంట్, డాక్టర్స్,టెక్నీషియన్స్ ,ఇతర సిబ్బందితో గత ప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు వైద్య సేవలు అందించే విధంగా కృషి చేశారని అన్నారు.ముఖ్యంగా కొవిడ్ సమయములో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు రక్షించడం జరిగిందని, దానితో పాటు కెసిఆర్ కిట్లు అందిస్తూ గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవాలు చేశారని వెల్లడించారు. ఎన్నికల కోడ్ పేరిట దాతల ఫోటోలు,పేర్లు తొలగించిన అధికారులు ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా పెట్టకపోవడాన్ని నందిమల్ల అశోక్ ఖండించారు.

# కష్టాన్ని ఇష్టంగా భావిస్తేనే భవిష్యత్తు

**ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి**

**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి) :**
యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినీలు వారు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించి, ఉన్నత శిఖరాలను సాధించాలంటే తప్పనిసరిగా కష్టాన్ని ఇష్టంగా, క్రమశిక్షణ, పట్టుదలతో ఎంతటి క్లిష్టతరమైన ఉన్నత లక్ష్యాన్ని చేదించగలు గుతామని మండలంలోని హద్దునూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి మార్గదర్శనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన అశోక్ కుమార్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు ఘనంగా సత్కరించారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు మొదటి సంవత్సరం విద్యార్థినీలకు గురువారం ఘనంగా స్వాగతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగతోత్సవం, సన్మాన సభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి తరుణంలో యువకులు, విద్యార్థినీలు మానవతా విలువలు, సమాజ హితం కోసం, దేశరక్షణ కోసం నిరంతరం తపిస్తూ శ్రమించాలని సూచించారు. అనంతరం మార్చ్, 2023/24 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు సత్కరించారు. విద్యార్థి



నీలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ప్రిన్సిపల్ వెంకటేశం, కళాశాల సిబ్బంది సదాలక్ష్మి, అర్జున్, జగదీశ్వర్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి ఆగస్టు 30 (జనం సాక్షి):**
మండలంలోని పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్ సర్వీసింగ్ సెంటర్ ను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వృత్తి విద్య కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ఉపాధి లభించడం సాధ్యం కాదని సమాజంలో ఎన్నో



అవకాశాలు ఉన్నాయని వాటిని గుర్తించి నైపుణ్యాభివృద్ధి తో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కారుల వినియోగం పెరగడానికి గుర్తించి సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన యజమాని సొప్పరి పరుశరాములును ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, గంగన మోని తిరుపతయ్య, కర్నాటి తిరుపతయ్య, గోవిందు రామకృష్ణ, నాగరాజ్, చటమోని తిరుపతయ్య, వాలియా నాయక్, చిక్కొండ్ర రాములు, నగేష్, స్టార్ రాజు, హనుమంత్ రెడ్డి, బంగారయ్య, సొప్పరి బాలస్వామి, కాశి, శేఖర్, జయకృష్ణ తదితరులు ఉన్నారు.

# తూర్పు గార్లపాడులో పౌరహక్కుల దినోత్సవం

**రాజోలి, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ చంద్రకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని తూర్పు గార్లపాడులో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్



అసిస్టెంట్లు గిరి, ఇంద్రయ్య రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలి

**కల్వకుర్తి ఆగస్ట్ 30(జనం సాక్షి )**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రుణమాఫీ 2 లక్షలు తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు వర్తింపజేయాలని కల్వకుర్తి రైతులు కోరారు. రెండు లక్షల రుణమాఫీ అయిందో లేదో తెలుసుకోవడానికి కల్వకుర్తి మండలం రైతులు కల్వకుర్తి ఎస్బిఐ బ్యాంక్ ముందు ఉదయం8 గంటల నుంచి లైన్ లో నిలబడి తీవ్ర మనస్థాపం గురవుతున్నారు. ఫీల్డ్ ఆఫీసర్ ను రైతులు రెండు లక్షల రుణమాఫీ అయిందో లేదో తీసుకోవడానికి వెళితే కల్వకుర్తి ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రైతులతో దురుసుగా ప్రవర్తించి 2 లక్షలు తీసుకున్న ప్రతి ఒక రైతు సొంతంగా కట్టాల్సిందే అని తెలపడం జరిగిందని కల్వకుర్తి రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు లక్షల పైన ఉన్న వారు రెండు లక్షల పైనబడిన మొత్తని బ్యాంకుల్లో చెల్లిస్తే మిగతాది మొత్తని మాఫీ చేస్తాము అంటూ ఈమద్య మన రాష్ట్ర



ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రులు చెప్పడంతో మేము గత 15 రోజుల నుండి బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతున్నారు. ఒక రైతు రెండు లక్షల పైన రుణమాఫీ ఉంది దానికి గాను నా అకౌంట్ లో ఒక్క లక్ష ఇరవై వెయిలు ఉన్నవి దాంట్లోనుంచి రెండు లక్షల రుణమాఫీకి ఎంత అవసరమో అంత డబ్బులు క్రాఫ్ లోన్ అకౌంట్ లోకి పంపించుకోండి మిగతావి రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తామని చెప్పారు అని ఆ రైతు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కి చెప్పగా నీకు ఎవరు చెప్పినారు మాఫీ ఐతవి అని రేవంత్ రెడ్డి నీకు ఏమైన పేపరు మీద రసీ ఇచ్చిన్నాడ ఏమైన ఉంటే చూపించు అంటూ దురుసుగా ఆ రైతు తో మాట్లాడినట్లు రైతులు తెలిపారు. నీకు రుణమాఫీ కాదు మొత్తం డబులు కట్టాల్సిందే అని చెప్పడం జరిగింది అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూనారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ని రైతులు కోరేది ఒక్కటే రెండు లక్షల పైన ఉన్న డబ్బులు రైతులు కడుతారు మీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు. ఫీల్డ్ ఆఫీసర్ దురుసుగా మాట్లాడడంతో రైతులు ఏమిచేయాలో తెలియక రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. కాబట్టి దురుసుగా ప్రవర్తించిన ఫీల్డ్ ఆఫీసర్ మీద చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**ఎంపీడీవో ఖాజా**

**రాజోలి, ఆగస్టు 30 (జనంసాక్షి) :**

మండలంలోని తూర్పు గార్లపాడులో శుక్రవారం ఎంపీడీఓ ఖాజా ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ఖాజా మాట్లాడుతూ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాడైన వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పాడైన వస్తువులలో ఎక్కువ రోజుల నుండి మీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



## తర్నికల్ జిల్లా పరిషత్ పాఠశాలకు లక్ష యాభై వేలతో స్పోర్ట్స్, సైన్స్ మెటీరియల్ అందజేత

**కల్వకుర్తి ఆగస్ట్ 30(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం తర్నికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి 1,50,000 రూపాయలతో పాఠశాలలో స్పోర్ట్స్ మరియు సైన్స్ విభాగాలకు సంబంధించిన మెటీరియల్ శుక్రవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్ రావు,ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేశానని పాఠశాల అభివృద్ధిలో తన వంతు సాయం చేస్తానని చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, హరిత, బాలరాజు, ప్రదీప్, బాలరాజు, జీ.శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల సాయిలు, కొండ్ల జంగయ్య, ప్రశాంత్, జహంగీర్, తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూసుఫ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆదేశాలతో ప్రజ్ఞా వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో శ్రీ హంసవాహిని స్కూల్ విద్యార్థులు పాల్గొని జిల్లాస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు వ్యాసరచన పోటీలో దీపిక ( అమీన్ పూర్) ప్రథమ, నితిన్ (వత్తు గుండ్ల) ద్వితీయ, చిత్రలేఖన పోటీలో ఎల్లప్ప (భైరం కొండ) ప్రథమ బహుమతులను గెలుచుకున్నారు. వీరిని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎండీ అబ్దుల్ ఘని శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు సామాజిక అంశాలు తెలియచేయాలని, సాంస్కృతిక పోటీల్లో భాగస్వాములను చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, తరగతి గదికే పరిమితం చేయకుండా క్రీడా పోటీలకు ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి నారాయణపేటకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాందె అనసూయ, వైస్ చైర్మన్ హరి నారాయణ్ బట్టడ్, కౌన్సిలర్ సలీం, మాజీ ఎంపీపీ సదాశివరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు గందె చంద్రకాంత్, డి ఈ ఓ కార్యాలయ సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు సుజాత, నమ్రత పాల్గొన్నారు.



# క్రీడల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

**డిఇఓ గని**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

క్రీడలతో మానసిక వికాసం తో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని అన్నారు.నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మైదానంలో జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాఠశాల స్థాయిలో మొదటి బహుమతి గ్రౌండ్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి వైదిక పాఠశాల మరియు కళాశాల స్థాయిలో మొదటి బహుమతి ఐ టి ఐ కళాశాల, రెండవ బహుమతి ఎస్విఎస్ కళాశాల జట్టుకు జిల్లా విద్య అధికారి అబ్దుల్ ఘని,ఉమ్మడి జిల్లా వాలీబాల్ ఆర్గనైజ్



సెక్రెటరీ చెన్న వీరయ్య, శ్రీ సాయి స్కూల్ వ్యవస్థాపక సభ్యులు పి. లలిత బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. వ్యక్తి సంపూర్ణ అభివృద్ధి క్రీడల ద్వారానే సాధ్యం అని తెలిపారు.ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి ఆడాలని చూచించారు.ఉమ్మడి జిల్లా వాలీబాల్ ఆర్గనైజ్ సెక్రెటరీ చెన్న వీరయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక వత్తిడి తగ్గించి విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించుటకు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ ఆర్గనైజ్ సెక్రెటరీ రమణ, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నర్సింలు, వేణుగోపాల్, లలిత, అక్తర్ పాషా, పర్వీన్, తాయప్పు, భగవంతు రెడ్డి, హెచ్.నర్సింహా, ఇమ్రాన్, ఆకాష్, దేవేందర్, విజయేందర్, తకిషా, బాబా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో హుస్సేన్ చేసిన సేవలు మరువలేనివి

**డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప**

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 30 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గట్టు నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా మంద హుస్సేన్ పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని శాలువ, పూలమాలతో హుస్సేన్ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎం అండ్‌హెచ్ఓ మాట్లాడుతూ హుస్సేన్ సేవలు మరువలేమని, ప్రతి ఉద్యోగి ఉద్యోగమునందు జాయిన్ అవుతారు అదేవిధంగా రిటైర్మెంట్ తేదీ కూడా తెలుస్తుందని,33 సంవత్సరాలు వివిధ హోదాలలో వైద్య ఆరోగ్యశాఖ నందు పనిచేసి విశిష్ట సేవలు అందించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. రాజు, సిహెచ్ఓ రామకృష్ణ, సీసీ వెంకటేష్, రవి, మహిపాల్, ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, డివిఎల్ఎం నరేంద్రబాబు, శివన్న, బి ఆర్ ఎస్ నాయకులు బస్వరాజ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థుల సామర్థ్యం పెంచాలి

**మాగనూర్ (జనం సాక్షి):**

విద్యార్థుల్లో గణిత శాస్త్ర సామర్థ్యం పెంచాలని మాగనూర్ మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పెగడబండ, అడవిసత్యారం,కొల్పూర్, మందిపల్లి పాఠశాలలను సందర్శించి గణితానకు సంబంధించిన ప్రారంభ పరీక్షను పరిశీలించి విద్యార్థుల స్థాయికి అనుగుణంగా సామర్థ్యాలు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజనం మెను ప్రకారంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమే

## మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్

మల్దకల్ ఆగస్టు 30 (జనంసాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలకేంద్రంలోని శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తూ మంద హుస్సేన్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై,వారిని శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ..గత 11 సంవత్సరాలుగా గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్వోగా పని చేస్తూ పదవి విరమణ చేసిన హుస్సేన్ సేవలు మరువలేనివని గత 11 సంవత్సరాలుగా ఈ మండలంలో వైద్య రంగంలో చాలా సేవ చేశాడని,ఈ పీహెచ్సీకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఇక్కడ



పనిచేస్తున్న ఉద్యోగులకు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులను ఆశా వర్కర్లను అంగన్వాడీ టీచర్స్‌తో సమన్వయం చేసుకుంటూ తన బాధ్యతను ఎంత చక్కగా పి హెచ్ సిలో మౌలిక వసతుల అభివృద్ధికి108 అంబులెన్స్ 102 అమ్మ ఒడి వాహనం అంబులెన్స్ ఏర్పాటుకు సబ్ సెంటర్ల అభివృద్ధికి మాతో ఎంతో సమన్వయంతో పనిచేసి వైద్య రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు అభినందనలు తెలియజేశారు. గత 33 సంవత్సరాల నుంచి ఆరోగ్య శాఖలో సేవలు అందించిన హుస్సేన్‌కి సహకరించిన కుటుంబ సభ్యులకు అభినందలు తెలిపారు.నేడు వారు ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు అవసరమైతే మరల ఉపయోగించుకునే విధంగా జిల్లా వైద్య అధికారి సిద్దప్ప ఏదైనా అవసరమైతే వారిని ఇదే శాఖలో కొనసాగించే విధంగా వైశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సిద్దప్ప, మాజీ డ్రీటీసీ బాసు శ్యామల, మాజీ ఎంపీటీసీలు రంగస్వామి,ఎస్ కృష్ణ, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, షడిక్ నల్లన గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప, పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, గద్వాల్ తిమ్మప్ప వి నాగన్న వైద్య సిబ్బంది కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## వర్తక వ్యాపార సంఘం అధ్యక్షునిగా తాటికొండ విజయ్

ఆత్మకూర్ ఆగస్టు 30 (జనం సాక్షి)

అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షునిగా తాటికొండ విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా తోకలి రమేష్ గౌరవ అధ్యక్షులుగా ఏ ఈశ్వరయ్య శెట్టిని ఉపాధ్యక్షులుగా వాసవి నరసింహ గౌడ్ షంషీర్‌ను కోశాధికారిగా చిన్న రమేష్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు మాదన్న, కలాం వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిడ్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు

మక్తల్ ఆగస్టు 30 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంపీ ఈటెల రాజేందర్, శ్యాంసుందర్రావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి .దీప ఆధ్వర్యంలో శుక్రవారం సాయి జ్యోతి ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నారాయణపేట జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ బాల బాలికల పోటీలను జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి బి. గోపాలం, పాఠశాల చైర్మన్ నరసింహులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకొని టెన్నికాయిట్ క్రీడలను ప్రారంభించారు. మక్తల్ యందు జిల్లాస్థాయి టెన్నికాయిట్ ఎంపికలను నిర్వహిస్తున్న కార్యదర్శి బి.దీపను అభినందించారు. కార్యదర్శి బి. దీప మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి ఎంపికలో జిల్లా నలుమూలల నుండి100 మంది బాలబాలికలు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాలబాలికలకు కోచ్ మేనేజర్ గా ధన్వాడ పిడి. తులసీదాస్ వ్యవహరిస్తారని బి. దీప తెలిపారు. ఎంపికైన బాల బాలికలు సెప్టెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని అన్నారు. రాష్ట్రస్థాయి టెన్ని కైట్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు విశ్రాంత బి.గోపాలం మెమొంటోస్ మెడల్స్ ను అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీపను, పాఠశాల చైర్మన్



నరసింహులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకిల్ కార్యదర్శి బి.గోపాలం, సాయి జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, పి ఈ టి లు తులసీదాస్, అగ్రేష్, రమేష్ కుమార్, దామోదర్, రాకేష్ ,ఆంజనేయులు, డి. రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో బిజెపి నాయకులు సందడి

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఆర్టీసీ ఉద్యోగి నీలి జ్యోతి రాంరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో బిజెపి నాయకులు, తపస్ నాయకులు సందడి చేశారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము, దత్తు, తపస్ నాయకులు గుంపు బాల్ రాజ్, దూస సీతారాములు,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి

బిజినేపల్లి, ఆగస్టు30 (జనం సాక్షి):



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రేషన్ డీలర్, సీపీఐ మండల నాయకుడు వెంకటరమణ (57) శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన వెంకటరమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 40 ఏళ్లుగా సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండి పేదల పక్షాన పోరాటం చేశాడని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి పులిదండ కృష్ణాజీ, సీపీఐ నాయకులు గంగాధర్, భూపేష్, మంగపేట శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుగ్గని నాగన్న ఆయన సేవలు గుర్తు చేసుకొని ఆయన మృతి వెల్గొండలో పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ కాలనీలో ఉన్న శ్రీ భూలక్ష్మమ్మ (మైసమ్మ) బోనాల పండుగ ఉత్సవాలలో శుక్రవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు



మహబూబ్ నగర్ ఆగస్టు 30 (జనం సాక్షి)



## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యానికి ఘనంగా సన్మానం

మద్దూరు ఆగస్టు 30 జనం సాక్షి

మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొండ కృష్ణమూర్తి పదవి విరమణ సందర్భంగా పాఠశాలలో వీడ్కోలు సమావేశం మరియు పదవి విరమణ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ హెడ్మాస్టర్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్ మండల విద్యాధికారి గోపాల్ నాయక్, తపాస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు యశ్వంత్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి భీమయ్య, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సవిత, బాలాజీ, రఘు , సూర్యప్రకాష్, సుధాకర్ ,శారద, వెంకటయ్య, స్వప్న మొదలగువారు పాల్గొన్నారు.



దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రంలో పూర్ణ చందర్ గౌడ్ ఏర్పాటు చేసుకున్న పూర్ణ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఇలాంటి వ్యాపారంలో స్థిరపడేందుకు ఆసక్తి కనబరచాలని ఆయన సూచించారు.

మహబూబ్ నగర్ రూరల్ ఆగస్టు 30 (జనం సాక్షి)

## నేడు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మెదక్ బ్యూరో, ఆగస్టు 30( జనం సాక్షి ):

వినాయక చవితి పండగ నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా స్తంభాల మార్పు, వైర్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టనున్నందున మెదక్ పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయం, భారాహిమామ్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పట్టణ ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) జావేద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలను తీసుకువచ్చే సమయంలో నిర్వాహకులకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా స్తంభాలు మార్చడంతో పాటు వైర్లు ఇతర పనులు చేపట్టడం వల్ల శనివారం ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఏఈ జావేద్ కోరారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మహబూబ్ నగర్ ఆగస్టు 30 (జనం సాక్షి)**

ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేసి రియలెస్టేట్ రంగాన్ని బ్రతికించాలని శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జాక్ (యం ఆర్ ఎ జాక్) నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వేల కుటుంబాలు రియలెస్టేట్ రంగాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నారని, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి గతంలోనే తీసుకుని వెళ్లి పరిష్కారించాలని కోరినట్లు చెప్పారు. అందుకు ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. మరోసారి మీ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు మహ్మద్ అహ్మద్ అలి, హైదర్ అలీ, చందూ యాదవ్, రవికిరణ్, ఇ.క్రిష్ణయ్యె, ఎ.రామస్వామి, ప్రవీణ్ కుమార్, హరిబాబు, ఆంజనేయులు, కిరణ్ కుమార్, టి.వెంకటేష్ గౌడ్, ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మినీ గిరిజన బాలికల పాఠశాలకు పూర్వ విద్యార్థులు వాషింగ్ మిషన్ వితరణ

**లింగాల,ఆగస్టు,30 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన బాలికల మినీ గురుకులానికి 1988- 89 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు వాషింగ్ మిషన్ను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 1988-89 పూర్వ విద్యార్థులు మహేష్ , హన్మంత్, వెంకటస్వామి, సుజాత లు కొనుగోలు చేసి పంపిన వాషింగ్ మిషన్ను అదే బ్యాచ్ కు చెందిన సుధాకర్, అశోక్, ఆంజనేయులు ,ఖాజా అందజేశారు. ఈ సందర్భంగా 1988- 89 పూర్వ విద్యార్థి ప్రస్తుత మినీ గురుకులానికి ప్రధానోపాధ్యాయులైన



భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి చేయూతనందించడానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు. పుట్టిన గడ్డపై మమకారంతో పేద విద్యార్థులు చదువులో రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులు ఉన్నతికి తోడ్పాటు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు చేపట్టడం పూర్తిదాయకమన్నారు. మగ్దూంపూర్ మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో అవకాశాలు వస్తున్నాయని విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల పరిసరాలలో చీకటిని తొలగించేందుకు నాలుగు ఫ్రెడ్ లైట్లను మిత్రులతో కలిసి అందజేస్తానని హామీ ఇచ్చారు.

# పార్టీ సభ్యత్వానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**తూప్రాన్ ఆగస్టు 30(జనం సాక్షి):**

పార్టీ సభ్యత్వానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెదక్ మెంట్ ఇన్చార్జి రామ్ మోహన్ గౌడ్ తెలిపారు భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మనోహరాబాద్ మండల కేంద్రంలో క్రియాశీల మండల సమావేశం బీజేపీ మండల అద్యక్షుడు నరెంధర్ చారి అద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పార్టీని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పార్టి బలోపేతానికి 88 0000 2024 నంబర్‌కు మిస్ కాల్ ఇవ్వాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని కమిటి వేయడం జరిగింది. జిల్లాలోనే మనోహరాబాద్ మండలం తొలి స్థానంలో నిలిచే విధంగా క్రుషి చెయ్యాలని తేలపడం జరిగింది. ఈ కార్యక్రమములో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మండల ఉపాద్యక్షుడు నరేష్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, అగ్రహారం ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు కుమ్మరి కృష్ణ రమేష్, నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, కిరణ్, మహేష్, మల్లేష్ ప్రవీణ్, దుర్గేష్, నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇల్లును కూల్చివేయడం దురదృష్టకరం

**మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ధనవంతులకు ఒక న్యాయం, పేదలకు ఒక న్యాయం జరుగుతు ందని, ధనికులకు నోటీస్ లు ఇచ్చి ఇండ్లు కూలగొట్టేందుకు సమయం ఇస్తున్న పాల కులు పేదల విషయంలో ఆలా ఎందుకు చేయడం లేదనీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పాలకులను ప్రశ్నించారు. ఇల్లు కోల్పోయిన బాధితులను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహ బూబ్ నగర్ లోని 523 సర్వే నెంబర్ లో పేదల ఇండ్లను కూలగొట్టడం అక్రమమన్నా రు. కష్టం చేసి దాచుకున్న డబ్బులతో నిర్మాణం చేసుకున్నారు. పేదలతోపాటు వికలాంగుల, అంధుల ఇండ్లను సైతం కూల్చివేసి వారిని నిరాశ్రయులను చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కూలి పని



చేసుకొని కష్టపడి సంపాదించి రూపాయి రూపాయి దాచుకున్న సొమ్ముతో కొందరు, పెన్షన్ డబ్బులతో మరికొందరు ఇళ్లను నిర్మించుకుంటే ఇండ్ల నుంచి బయటికి పంపించి వారి కళ్ళముందే ఇండ్లను నేలమట్టం చేసారనీ ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలో ఉందని పోలీసులను అడ్డం పెట్టుకొని పేదల ఇల్లును కూల్చివేయడం ఎక్కడి ప్రజాస్వామ్యమన్నా రు. స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియకు ండా కూల్చివేత జరగలేదని, మేము పాల కులం కాదు సేవకులం అనే కాంగ్రెస్ నాయ కులకు ఈ పేద ప్రజల సమస్యలు తెలియవా అని ఆయన ప్రశ్నించారు. దొంగ పట్టాలు ఎవరు యిచ్చారో విచారణ చేసి వాళ్లపై కేసులు పెట్టాలని, దొంగ పట్టాలు, నిజమైన పట్టాలు అని పరిశీలించకుండా ఇళ్ళను ఎలా కూల్చివేస్తారని ఆయన మండిపడ్డారు. ఇండ్లు కూలగొట్టడంతో దిక్కుతోచని పరిస్థితిలో బాధితులున్నారనీ, వారి బాధలు చూస్తే గుండె తరుక్కు పోతుందన్నారు. ఈ సర్వే నెంబర్ లో డబ్బు ఉన్నవాళ్లు ఉంటె వాళ్ళని తొలగించి, పేదలకు మల్లి ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల నాయకులు అనవసర విమర్శలు మానుకొని పేదల సమస్య పరిష్కారానికి కలిసి రావాలసి ఆయన కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, ముడా అధ్యక్షులు గంజి వెంకన్న, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పాలసత్తి, ఇమ్రాన్, నవకాంత్, చిట్యాల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# సిద్దలింగ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కర్ణాటక ఎమ్మెల్యే

**మాగనూర్(జనం సాక్షి):**



మాగనూర్ మండలం నేరడగం గ్రామ పశ్చిమాద్రి విరక్తమఠ సంస్థానదీశులు పంచమ సిద్ధలింగ మహస్వామికి కర్ణాటక రాష్ట్ర గురుమిత్కల్ ఎమ్మెల్యే కందుకూరు శరణు గౌడ శుక్రవారం 34వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు శరణుగౌడ మాగనూర్ కృష్ణా మండలాల యువనాయకులు శివరాజ్ పాటిల్ ,వీరశైవ ఉమ్మడి మండల అధ్యక్షులు గురుప్రసాద్, బిజెవైయం జిల్లా నాయకులు మంజునాథ్, మల్లన్ గౌడ, బసన్నగౌడ, నాగప్ప, అంజప్ప, అంబదాస్, రఘుపతి రెడ్డి తదితరులు కలుసుకున్నారు.



జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో ఉన్న శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో బిఆర్ ఎస్ పార్టీ యువనేత , మాజీ ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి శుక్రవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో జడ్చర్ల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మహబూబ్ నగర్ ఆగస్టు 30 (జనం సాక్షి)




# బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించిన పంచమ సిద్ధి లింగ మహా స్వామి

**మఖ్తల్ ఆగస్టు 30 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని దండు చౌరస్తా దగ్గర నూతనంగా ప్రతిష్టాపించిన విశ్వ గురువు మహాత్మా శ్రీ బసవేశ్వర అశ్వగరుడా విగ్రహాన్ని నేరడగం పంచమాద్రి సంస్థాన విరక్త మఠ పీఠాధిపతి పంచమ సిద్ధి లింగ మహా స్వామి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. అంతకుముందు నేరడగం గ్రామ సంస్థానాన్ని దర్శించి పీఠాధిపతి శ్రీ సిద్ధి లింగ మహాస్వామిని శాలువతో సన్మానించి స్వామివారి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, ఈశ్వర్ యాదవ్, నేరడగం మాజీ ఎంపిటిసి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాల్లో వీధి కుక్కల ఏరివేత

**తూప్రాన్ ఆగస్టు 30( జనం సాక్షి):**




తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో విధి కుక్కలను తరలించడానికి బ్లూ క్రాస్ సచ్చంద సంస్థ ద్వారా ఏరి వేస్తున్నట్లు తూప్రా మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ తెలిపారు తూప్రాన్ లోని 7.9.10.11. వార్డులలో కుక్కల బెడద ఎక్కడైతే ఎక్కువ ఉండి ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మున్సిపల్ కమిషనర్ఆదేశానుసారం. కుక్కలను పట్టడం జరిగిందని తెలిపారు వాటిని శాస్త్రీయ పద్ధతిలో బ్లూ క్రాస్ అని స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏరి వేస్తున్నట్లు తెలిపారు

## మెదక్‌లో హీరో నవీన్ చంద్ర సందడి

### లెజెండ్ అవుట్ ఫిట్టర్‌ని ప్రారంభించిన నవీన్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 30( జనం సాక్షి):**
ఆధునిక హంగులు, వివిధ రకాల ప్రముఖ బ్రాండ్స్ తో నూతనంగా మెదక్ పట్టణం లో ఏర్పాటు చేసిన లెజెండ్ అవుట్ ఫిట్టర్స్ వస్త్ర షో రూమ్ ని ప్రముఖ తెలుగు నటుడు నవీన్ చంద్ర చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర మాట్లాడుతు మొట్ట మొదటి సారి మెదక్‌కి వచ్చాను అని, ఇక్కడి ప్రజలు నన్ను ఎంతో ప్రేమతో అందరించడం సంతోషం కలిగిస్తుంది అన్నారు. నాకు ఎంతో కాలంగా ఆత్మీయ స్నేహితులు ఐన రాజు, శ్రీనివాస్ ఈ లెజెండ్ అవుట్ ఫిట్టర్ షాప్ ని ఏర్పాటు చేసారు అని, మెదక్ యువత, చిన్నారులు అన్ని బ్రాండ్స్ దుస్తులను ఇక్కడ పొందవచ్చు అని తెలిపారు. లెజెండ్ అవుట్ ఫిట్టర్ ఎం డీ రాజు మాట్లాడుతూ హైదరాబాద్ నగరం లో తమ లెజెండ్ అవుట్ ఫిట్టర్ మొదటి శాఖ ఏర్పాటు చేశామని, మెదక్ యువతకి చిన్నారుల కోసం ఇక్కడ మరో శాఖని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు. బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దుర్గా భవాని ఆలయ ఏడో వార్షికోత్సవ వేడుకలు

**కంది, ఆగస్టు 30(జనంసాక్షి)**
కంది మండలం కవలంపేట్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఆలయ ఏడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్, మల్లేష్, రాజేందర్ రెడ్డి, కుమ్మరి రాజు, పి.రాజు, ఆంజనేయులు, వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## అత్యాచారా నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### మహిళ సమైక్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ర్యాలీ

**సంగారెడ్డి, ఆగస్టు 30 (జనం సాక్షి)**
జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కోల్‌కత్తలో జరిగిన జూనియర్ డాక్టర్ హింస ఘటనపై బాధితురాలుకి జరిగిన అన్యాయం పైన, అత్యాచారం జరిపిన నిందితుడికి తగిన శిక్షను తక్షణమే విధించాలని కోరుతూ, ఇలాంటి సంఘటనలు సంగారెడ్డి జిల్లాలో ఇకపై చూడకుండా ఉండాలని తెలుపుతూ లేఖను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, డీపీఎంయు సిబ్బంది, డిపిఎంలు రవీందర్, జయశ్రీ, మల్లేశం, శ్రీనివాస్ సిహెచ్ శ్రీదేవి, సమత, శివలక్ష్మి, వెంకట్, సత్యనారాయణ, టిక్యు, ఏపిఎంలు సునీత, అనిత, జగదేవి, రేణుక సిసిలు జిల్లా సమైక్య అకౌంటెంట్స్ మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

కోహెడ ఆగస్టు 30 (జనంసాక్షి):
బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యానికి మించి నమోదు చేయాలని కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వం ప్రతి పోలింగ్ బూత్‌లో 200.సభ్యత్వాలు చేయించే లక్ష్యాన్ని ఇచ్చారని అన్నారు. దానికి మించి కోహెడ మండలంలో సభ్యత్వ నమోదు చేయించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్‌తో పాటుగా సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ ప్రముఖ్ మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, మండల కొ కన్వీనర్ సహ ప్రముఖ్ దావా శేఖర్, తాజామాజి ఎంపిటిసి తూటి సుజాత, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, జిల్లా నాయకులు కెడికె కిష్టారెడ్డి, కొండబత్తిని సతీష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి హరిదాస్, స్థానిక నాయకులు దాసరి వెంకటేష్, బొమ్మగాని శివకుమార్, చేపూరి తిరుపతి, కోశాధికారి మోడీ లక్ష్మయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు బండ సుమన్ యాదవ్, ముంజ సాగర్ గౌడ్,కొండేటి నగేష్,పోతూ అచ్యుత్, ఎడమల రాజు, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జాలిగం సంపత్, తదితరులున్నారు.



# పెంచిన పన్నులు తగ్గించే వరకు పోరాటం ఆగదు

**తూప్రాన్ ఆగస్టు 30 (జనం సాక్షి):**
రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలు ఎక్కడ లేని విధంగా తూప్రాన్ మున్సిపాలిటీలు పన్నులు పెంచితే ప్రజలు తిరగబడతారని త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తూప్రాన్ బంద్, నిరాహార దీక్షకు సిద్ధమని తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4000 రూపాయలు ఉన్న పన్నును 40 వేల వరకు పెంచడం ఏ ప్రకారం పెంచుతారని విమర్శించారు. పనుల పెంపుపై ప్రజలకు తెలియజేసిన తర్వాత ప్రజల అభిప్రాయం మేరకు పెంచాలని అన్నారు. పన్నులు పెంచవద్దని ప్రజల తరపున పోరాటం చేస్తున్నామని తగ్గించే వరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు ఓటు వేసిన ప్రజలను మోసం చేసినవారికి పరువు ఉండదని అన్నారు నిజాయితీపరులు పార్టీ మారారని రాజీనామా చేసి గెలిచి పార్టీ మారాలని ఆయన సూచించారు కారుపై గెలిచి కారు పార్టీ వద్దనడం ఇదా మీరు ప్రజలకు చెప్పేది అని విమర్శించారు. కావాలంటే రాజ మార్గంలో రావాలని దొడ్డి దారిన వస్తే ప్రజలు సరైన సమయంలో బుద్ది చెప్తారని విమర్శించారు నిజమైన కాంగ్రెస్ వాదులు వలస పక్షుల చేతిలో పడితే కాంగ్రెస్ ను మూసేస్తారని వారి మాయలో పడవద్దని సూచించారు అవిశ్వాస తీర్మానానికి మున్సిపల్ నిధులనుండి ఐదున్నర లక్షలు ఏ రకంగా ఇస్తారని ప్రశ్నించారు తాను అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తే పరువు నష్టం దావా ఇస్తానని హెచ్చరించారు. శివ సాయి ఫంక్షన్ హాల్ పన్ను విషయంలో నోటీసు ఇస్తే సంబంధిత భాగస్వాములు పన్ను చెల్లిస్తారని సందర్భంగా చెప్పారు. విలేకరుల సమావేశంలో ఉమా సత్య లింగం వెంకట్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, సత్తార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలో సభ్యత్వం తీసుకోవడం గర్వకారణం

### బిజెపి అధికార ప్రతినిధి నందారెడ్డి

**మెదక్ బ్యూరో, ఆగస్టు 30( జనం సాక్షి ):**
మెదక్ పట్టణంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో శుక్రవారం మెదక్ పట్టణ బిజెపి అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో 2024 బిజెపి సభ్యత్వ కార్య శాల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధికార ప్రతినిధి నందా రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ ఒకటవ తేదీ నుండి నెల చివరి వరకు జరిగే సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అన్ని పార్టీల్లోనూ కన్నా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో అతిపెద్ద పార్టీగా గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నారు. అలాంటి పార్టీలో మనం సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా చేతుల మీదుగా ప్రధాని నరేంద్ర మోడీ సభ్యత్వ కార్యక్రమం అక్టోబర్ 1న ప్రారంభం అనంతరం ప్రతి మెదక్ మండలంలోని ప్రతి గ్రామంలో మెదక్ పట్టణాలలోని ప్రతి బూతులో భారీగా సభ్యత్వం నమోదు చేయాలని అన్నారు. బిజెపి సభ్యత్వ వర్క్ షాప్ కార్య శాల సభ్యత్వ నమోదు సమావేశం నిర్వహణలో మెదక్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, మెదక్ పట్టణ మెదక్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మన్, మల్లి లోకేష్, ఆకుల రాము, శివ వికలేష్, సన్నీ ఆంజనేయులు, సుధాకర్, సంతోష్, సాయి, బంటి రాహుల్, సంగీత, బూతు స్థాయి అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శివలింగానికి గ్రామస్తులంతా అభిషేకం

**కొల్చారం (జనం సాక్షి)**
కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో శ్రావణమాసం చివరి శుక్రవారం హనుమాన్ మందిర్ లోని శివలింగానికి గ్రామస్తులంతా అభిషేకం నిర్వహించి లింగం మునిగే వరకు నీటితో నింపారు. వర్షాకాలం మొదలై మూడు నెలలు గడుస్తున్న సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో శుక్రవారం ఉదయం నుంచి హనుమాన్ మందిర్‌లో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దల మరియు యువకుల ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్‌లోని శివలింగానికి మంజీరా నది నుండి నీరు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించి లింగం మునిగే వరకు దేవాలయంలో నీటితో నింపారు. అనంతరం గ్రామ పురోహితులు నాగరాజు పంతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే దేవాలయ పరిసరాల్లో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దొడ్డ రాజప్ప, ఆరె అంబాజీ రావు, లింగప్ప, రామయ్య, శ్రీశైలం,ఆంజనేయులు, దత్తు, సతీష్ కుమార్,కిట్టు, రవీందర్, సిద్దప్ప, శివాజీ, శివకుమార్, మంగలి దుర్గేష్, మల్లేశం, శివ కుమార్, వీరేశం, పశుపతి, నవీన్, శ్రీశైలం, రాకేష్, దయానంద్, గంగయ్య, సత్యయ్య, నాగరాజు పోచయ్య, సత్తి, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత పరిష్కారం చూపిస్తా..!

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



అర్హులకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రిష్టియన్ పల్లిలోని సర్వే నెంబర్ 523లో ప్రభుత్వం కూల్చివేతలలో ఇల్లు కోల్పోయిన బాధితులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిని కలిసి మాకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొంతమంది దుర్మార్గులు మిమ్మల్ని మోసం చేశారని, ప్రభుత్వ భూములను ఆక్రమించి లక్షల్లో డబ్బులు దండుకొని మిమ్మల్ని మోసం చేశారని, వారి లాగా కాకుండా, నేను మీకు న్యాయం చేస్తానన్నారు. మీకు అండగా ఉంటానని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మీరు మండల తహశీల్దార్ కార్యాలయం లో మీ వివరాలు, ఆధార్ కార్డును అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల పథకాలలో మీకు ప్రాధాన్యత ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అల్మాస్ ఫంక్షన్ హాలులో పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తూ వారికి కావాల్సిన భోజనం, దుప్పట్లు తదితర అవసరాలు ఏర్పాట్లు చేశారు.

# మత్తు వదిలిస్తున్న పోలీసులు

**మొదటి పేజీ తరువాయి..**

వీరికి చలాన్లు వేసి కోర్టుకు తరలిస్తున్నారు. న్యాయమూర్తి వీరికి జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు చరవాణి ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

### మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక దృష్టిసారించాం. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మృతుడిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడతాయి. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి.

# భూ కబ్జాదారులపై చర్యలు తప్పవు

**మొదటి పేజీ తరువాయి..**

చేయడం భూ అక్రమణ కాదా ? ఈ పట్టాలను ఎంక్వైరీ చేస్తే పెద్ద మొత్తంలో దొంగ పట్టాలే ఉన్నాయని అన్నారు. దొంగ పట్టాల సృష్టించి దళారులు ఇతరులకు ఆ స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని వారెవరో అందరికీ తెలుసు అన్నారు. అర్హులు ఎవరైనా ఉంటే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో చర్చించి న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. 25 సర్వే నంబర్ చూసినట్లయితే గుట్టలను సైతం తవ్వి తవ్వి అన్యాక్రాంతం చేశారన్నారు. చెరువులను, కుంటలను కూడా బిఆర్ఎస్ నాయకులు వదిలి పెట్టలేదన్నారు . మహబూబ్ నగర్ పట్టణంలో ఏదన్న ఒక సమస్య దొరికితే మాజీ మంత్రి దాన్నే భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్లు జాజిమొగ్గ నరసింహులు, చిన్న, మునీర్, అంజాద్, ఉమర్, మోతిలాల్, ప్రసాద్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులు పొల్యూషన్‌తో అవస్థలు

బి. వెంకటయ్య విద్యార్థులతో మాట్లాడారు. సీఎం గారి ఆదేశాల మేరకు జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ లను పరిశీలించి గురుకులాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వ ముఖ్య నివేదిక సమర్పించాలని ఆదేశాలు ఉన్నందున పాఠశాలలో సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను గౌరవ సీఎం దృష్టికి, మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో రెజ్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు ఇప్పటివరకు 11 సార్లు రెజ్లింగ్ స్టేట్ ఛాంపియన్షిప్ రెండుసార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రెజ్లింగ్ కోచ్ ప్రియాంక చైర్మన్‌కి తెలిపారు. పాఠశాలలో అండర్ 14 నుండి 17 సంవత్సరాలు వయసుగల విద్యార్థులు ఉన్నారని వారికిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు విద్యార్థి మానసి కోలాసానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు అన్ని రకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ లక్ష్మీనారాయణ రేణిగుంట ప్రవీణ్ నీలాదేవి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి, డివిఎంఎస్ సభ్యులు, అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లికి వెండి హారాన్ని సమర్పించిన మాజీ ఎమ్మెల్యే

**హుస్నాబాద్, ఆగస్ట్ 30,(జనంసాక్షి):**



హుస్నాబాద్ పట్టణం లోని ప్రముఖ రేణుకా ఎల్లమ్మ దేవాలయాన్ని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్- షమిత దంపతులు దర్శించి శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సతీష్ కుమార్ దంపతులు సుమారు లక్షా యాభై వేల రూపాయలతో చేసిన వెండి హారాన్ని అమ్మవారికి సమర్పించారు, అలాగే పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆ అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మేలు జరగాలని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని వేడుకొన్నారు. అనంతరం వారిని దేవస్థాన కమిటీ ఛైర్మెన్ మరియు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక మరియు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఖాతాదారుని 5.20 లక్షలు స్వహా చేసిన బ్యాంకు అధికారి



ఖాతాదారులు బ్యాంకు మేనేజర్ కు కంప్లైంట్ చేశారు. పది నెలలు గడిచిన బ్యాంక్ అధికారులు రైతులకు డబ్బులు ఇవ్వటం లేదని విషయం తెలుసుకున్న టీపిసిసి సెల్ ఎన్నారై అడ్వైజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్ రెడ్డి శుక్రవారం బాధిత ఖాతాదారులతో అచ్చంపేట స్టేట్ బ్యాంక్ ఇండియా మేనేజర్ హుస్సేన్ భాషను డబ్బులు మాయం చేసిన విషయంపై నిలదీశారు. అందుకు బ్యాంకులో జరిగిన సదరు ఉద్యోగి పొరపాటు చేసిన విషయం వాస్తవమే అది నేను విధుల్లోకి వచ్చిన రెండు రోజులలో గుర్తించానని స్వయంగా నేనే ఖాతాదారులకు సమాచారం అందించి ఖాతాదారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయించామని అందుకు సంబంధించి పూర్తి సమాచారం బ్యాంకు ఉన్నత అధికారులకు అందించి అతనిపై చర్యలు కూడా తీసుకున్నామని త్వరలోనే పై ఖాతాదారులకు డబ్బులు జమ అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటామని మేనేజర్ వివరించారు. టిపిసిసి ఎన్నారై సెల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మాట్లాడుతూ.. సీఎం సొంత నియోజకవర్గం లో ఇలాంటి తప్పిదాలు చోటు చేసుకోవడం చాలా దారుణమని ముమ్మాటికి బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం ఆలస్యంతో మాయం చేసి 10 నెలలు కావస్తున్న ఎందుకు ఇంకా చర్యలు తీసుకోలేదని బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఖాతాదారులకు డబ్బులు తిరిగి అకౌంట్ లో జమ చేయడం ఆలస్యం చేస్తే పరిణామం వేరే తీరుగా ఉంటుందని బ్యాంకు అధికారులను హెచ్చరించారు. 15 రోజుల సమయం ఇస్తున్నామని అప్పటికి వినియోగదారులకు న్యాయం జరగకపోతే బ్యాంకు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.



# ఒగ్గు కథ కళాకారుడు శివయ్య మృతి

**చేర్యాల ఆగస్టు 30 (జనంసాక్షి) :**



సీనియర్ ఒగ్గు కథ కళాకారుడు కడారి శివయ్య (70) అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఆయన స్వగృహంలో శుక్రవారం తుది శ్వాస విడిచారు. జనగామ, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రాంతాలలో అనేక మందికి ఒగ్గు కథలు నేర్పించి కళాకారులుగా తీర్చిదిద్దారు. ఒగ్గు కళలకు వన్నె తెచ్చిన సీనియర్ ఒగ్గు కళాకారుడు శివయ్య మృతి చెందడం పట్ల పలువురు రాజకీయ నాయకులు, కురుమ కులస్తులు, ఒగ్గు కళాకారులు సంతాపం ప్రకటించారు. అనంతరం నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు.

# మిర్జాపూర్ (ఎన్)లో పౌర హక్కుల దినోత్సవం

**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి)**



మండలంలోని మిర్జాపూర్ (ఎన్) గ్రామంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక తహసిల్దార్ వి.భూపాల్ కుల వివక్ష, రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాల్లో ప్రవేశాలను నిషేధించడం, తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఏమాత్రం పౌర హక్కులను భంగం కల్పించిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం కులం, మతం, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి పౌర హక్కులు సమానమన్నారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో సురేష్ కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా

**సిద్ధిపేటబ్యూరో ఆగష్టు 30 (జనం సాక్షి)**

సిద్దిపేట పట్టణం 37 వార్డు అంబేద్కర్ నగర్ పోచమ్మ గల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండి వెంకటేష్ తమ్ముడు బండి నగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని శుక్రవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని మనో ధైర్యాన్ని ఇచ్చి బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అదేవిధంగా చూస్తామనీ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నక్క రాకేష్. పోతుల నరేష్. దువ్వల వంశీకృష్ణ. దాసరి రవి. మద్దెల మహేష్ బాబు. నూకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి మరమ్మత్తులకు ప్రతిపాదనలు..!

## న్యాల్ కల్ ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం కథనానికి స్పందన

**జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గాయత్రి దేవి**




న్యాల్‌కల్ ఆరోగ్య కేంద్రాని
అనారోగ్యం..

**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి) :**
ఈ నెల 30న, శుక్రవారం జనం సాక్షిలో ప్రచురించిన 'న్యాల్ కల్ ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం"..! "సమస్యల వలయంలో కేంద్రం సతమతం..!! కథనానికి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గాయత్రి దేవి స్పందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు అవసరమగు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు, నిరుపయోగంగా ఉన్న పలు యాంత్రిక పరికరాలను తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుక వస్తామని డాక్టర్ గాయత్రి దేవి స్పష్టం చేశారు. త్వరలోనే ఇంజనీరింగ్ అధికారులతో వివరాలు సేకరించి అవసరమగు నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదికను పంపుతామన్నారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశం మేరకు స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్ పర్యవేక్షణలో ఆసుపత్రిలో నెలకొన్న అపరిశుభ్రతను మెరుగుపరిచారు. మరుగుదొడ్లు, ఆస్పత్రిలోని పలు గదులను శానిటేషన్ చేపట్టి శుభ్రపరిచారు. స్థానిక ఆసుపత్రిలో ఇద్దరు వైద్యాధికారులకు గాను ఒక వైద్యాధికారిని మాత్రమే నియమించడం, ఆ ఒక్క వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్ "ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్' కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమ, మంగళవారాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణిస్తారు. త్వరలోనే ఆసుపత్రిని నేరుగా పరిశీలించి ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టనున్నట్లు వైద్యాధికారిని తెలిపారు. ప్రస్తుత చరణంలో వైద్యాధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**ఎస్పీ చెన్నూరి రూపేష్**




**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 30(జనంసాక్షి)**
వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా మండపాలను ఏపరాటు చేసుకొని గణేష్ విగ్రహాలను ప్రతిష్టిమచాలనుకునే ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ అనే లింక్ ద్వారా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. ఆ తరువాతనే వినాయక మంటపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటలపైన ప్రతిష్ఠించరాదు మరియు ఎట్టి పరిస్థితులలోను ట్రాఫిక్ కు ఏలాంటి అంతరాయం కలిగించద్దన్నారు. గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల న్నారు. మండప నిర్వాహకులు విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఏదైనా విషయం, సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా లేదా సంబందిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగించాలి

**శివ్వంపేట ఆగస్ట్ 30 (జనంసాక్షి):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చండి ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ శివ్వంపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘువీరా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో అత్యధిక స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల, సుదర్శన్, సీనియర్ నాయకులు కొండల్ రావు, మండల ఉపాధ్యక్షులు వినోద్, వెంకట్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకల బిక్షపతి, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు భాస్కర్, ఎస్టి మోర్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సమాజంలో మంచి చేయాలన్నదే ఎండీఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫౌండేషన్**

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 30(జనంసాక్షి)**
సమాజంలో నిత్యం ఎన్నో లక్షల జనన మరణాలు సంభవిస్తూ ఉంటాయి. ఉన్నవాళ్లు ఉన్నట్లు, బీద, మధ్యతరగతి కుటుంబాలు, తమ తమ పద్దతులలో వారి కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉంటారు. సమాజంలో మంచి చేయాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఫౌండేషన్ అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ అనాథ శవం కనిపించిన వారు అంత్యక్రియలు జరిపిస్తుంటారు. ఏదో ఒక కారణంగా తమ ఇంటి నుంచి దూరమై వివిధ వృత్తులలో సాగిస్తున్న జీవితం కొందరిదైతే, అందరూ ఉండి కూడా ఎవరూ లేనట్లు జీవించే వాళ్ళు కొందరు, ఎక్కడ పుట్టాము, ఎవరికి పుట్టామో తెలియక చిన్నప్పటినుంచి రోడ్లపై తిరుగుతూ అనాధలుగా మారుతున్న వారు కొందరూ, మరికొందరు యాచకులుగా వారి జీవనం సాగిస్తూ ఏదో ఒక రోజు మృత్యువు వారిని కబలించి వేస్తుంది. అలాగే యాక్సిడెంట్లలో, అనారోగ్యంతో గాని చనిపోయినప్పుడు వారికి ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. గత వారం రోజులలో మూడు అనాధ శవాలకు అంత్యక్రియలు చేశారు.

## మహిళా శక్తి లక్ష్యాలను నెరవేర్చాలి

**డిఆర్‌డిఏ అధికారి శ్రీనివాసరావు**

**చిన్నశంకరంపేట ఆగస్ట్ 30 (జనం సాక్షి)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి లక్ష్యాలను నెరవేర్చాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చిన్న శంకరం పేట మండలంలోని ఐకెపి భవనంలో సమాఖ్య సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. రివ్యూలో డిఆర్డిఏ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు మదర్ బర్డ్స్, కోళ్ల పెంపకం, వ్యాపార వాణిజ్య సంస్థలు గ్రూపుల ద్వారా ఎంపిక చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు సెల్ఫ్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనారాయణ, యశోద, రాజు, కిషన్, నాగరాజు, వివో ఏలు పాల్గొన్నారు.




## సిపిఎస్ విధానాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 30(జనంసాక్షి)**
టీజీఈజేఏసీ చైర్మన్ జావేద అలి అధ్యక్షతన కో చైర్మన్ వైద్యనాథ్ సారథ్యంలో టీఎన్జీవో భవన్‌లో సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎండి జావేద్ అలీ మాట్లాడుతూ ఉద్యోగులకు శాపమైన సీపీఎస్ పథకాన్ని వెనక్కి తీసుకునే వరకు రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. అనంతరం కో చైర్మన్ వైద్యనాథ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే కార్యక్రమానికి ఉద్యోగులందరూ పాల్గొని సిపిఎస్ ని అంతం చేసుకునే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులందరూ సంఘటితంగా ఐక్యంగా సమిష్టిగా పోరాడి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని పారద్రోలే వరకు పోరాటం చేయాలని అలాగే సెప్టెంబర్ 1 ఆదివారం ఉదయం 11 గంటలకు సంగారెడ్డి ఐబి చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామచందర్, జిల్లా టీఎన్జీవో కార్యదర్శి వి. రవి, వేణుగోపాల్ స్వామి, శ్రీనివాస్ రాథోడ్, ఎన్ జోష్ అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, అధికారి జిరి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,ఆంజనేయులు, అంజయ్య, మురళీధర్, సాయిల్, చంద్రశేఖర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**కొండాపూర్, ఆగస్టు 30 (జనం సాక్షి)**



పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తొగరుపల్లి గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, ఆర్ఐ, గార్లు ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరా హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు, ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని, పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**కంగ్టి ఆగస్టు 29 (జనం సాక్షి)**
కంగ్టి మండలంలోని బాబుల్‌కు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి, పారుషురం కాలే రాజు, అజీమ్, విశ్వనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.